

నేడు కుంబిడి యాత్ర

వీరఘట్టం, నవంబరు9(ఆంధ్రజ్యోతి): కుంబిడి ఇచ్చాపురంలో సోమవారం నిర్వహించనున్న కుంబిడి యాత్రకు సర్వం సిద్ధమైంది. కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు చేశారు. ఏటా కార్తీకమాసం మూడో సోమవారం ఉమామహేశ్వర స్వామి ఆలయం వద్ద ఈ యాత్ర నిర్వహించడం ఆనవాయితీ. అయితే ఏటా లానే ఈసారి కూడా యాత్రకు ఉత్తరాంధ్ర జిల్లాలతో పాటు ఒడిశా నుంచి భారీగా భక్తులు తరలివచ్చే అవకాశం ఉంది. స్వయంభు శివలింగాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేయనున్నారు. ఎవరికీ ఎటువంటి అసౌకర్యం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టినట్లు ఎస్‌ఐ జి.కళాధర్ తెలిపారు.

ఉల్లాసంగా.. ఉత్సాహంగా!

- పర్యాటక ప్రదేశాలు కిటకిట
- జలపాతాల వద్ద పోలీసుల భద్రత



శిఖపరువు జలపాతం వద్ద..



మెట్టుగూడ జలపాతం వద్ద పర్యాటకుల సందడి

సాలూరు రూరల్/సీతంపేట రూరల్, నవంబరు9(ఆంధ్రజ్యోతి): పిక్నిక్‌ల సీజన్ కావడంతో ఆదివా రం సాలూరు మండలంలో జలపాతాల వద్ద పర్యాటకులు సందడి చేశారు. కుటుంబాలతో సరదాగా గడిపారు. దళాయివలస, శిఖపరువు జలపాతాల్లోకి దిగి కేరింతలు కొట్టారు. సాలూరు, బొబ్బిలి, పార్వతీపురం, విజయనగరం తదితర ప్రాంతాల నుంచి వచ్చిన వారు ప్రకృతి ఒడిలో సేదతీరారు. ప్రకృతి సహజ సిద్ధ అందాలు చూసి పరవశించిపోయారు. పర్యాటకులు లోతైన ప్రదేశాలకు వెళ్లకుండా, ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సాలూరు రూరల్ పోలీసులు భద్రత విధులు నిర్వహించారు.

● సీతంపేటలోని ఎన్టీఆర్ అడ్వంచర్ పార్క్, మెట్టుగూడ, సున్నపుగెడ్డ జలపాతం, ఆడలి, జగతిపల్లి వ్యూపాయింట్ అందాలను తిలకించేందుకు పర్యాటకులు పోటెత్తారు. పార్క్‌లో ఏర్పాటు చేసిన హాట్‌ఎయిర్ బెలూన్, 5డీ థియేటర్, బుల్‌రైడ్, హ్యాంగింగ్ బ్రిడ్జ్, స్కై సైక్లింగ్, బోటింగ్, కాయకింగ్ వంటి సాహసోపేతమైన క్రీడల్లో ఉత్సాహంగా పాల్గొని వీకెండ్‌ను ఎంజాయ్ చేశారు. మెట్టుగూడ జలపాతం వద్ద మహిళలు, యువకులు, చిన్నారులు ఉల్లాసంగా గడిపారు. జలపాతం వద్ద స్నానాలు చేసిన అనంతరం ఫొటోషూట్‌లో పాల్గొన్నారు.



సీతంపేట పార్క్‌లో స్కై సైక్లింగ్ చేస్తున్న యువకులు

ధాన్యం కొనుగోలుకు సర్వం సిద్ధం

- మన్యంలో 180 కేంద్రాలు ఏర్పాటు
- వచ్చే వారంలో ప్రారంభం ● సిబ్బంది నియామకం పూర్తి
- మిల్లులకు చేరిన గోనె సంచులు ● వాహనాలు, హమాలీలు సన్నద్ధం



మక్కువ రూరల్: తూరుమామిడి లో వరికోత కోస్తున్న రైతులు

పార్వతీపురం/గరుగుబిల్లి, నవంబరు9(ఆంధ్రజ్యోతి): జిల్లాలో ఖరీఫ్ ధాన్యం కొనుగోలుకు రంగం సిద్ధమైంది. ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. రవాణా, హమాలీలు, వాహనాలు గోనె సంచులను సిద్ధం చేశారు. అవసరమైన సిబ్బందిని కూడా నియమించారు. ఏదేమైనా వచ్చేవారం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించనున్నట్లు అధికా రులు వెల్లడిస్తున్నారు. జిల్లాలో ఈ ఏడాది ఖరీఫ్‌లో రైతులు 2.80 లక్షల ఎకరాల్లో వరి సాగు చేశారు. దీనికి సంబంధించి క్షేత్రస్థాయిలో ఈ-క్రాప్ నమోదు పూర్తయింది. కాగా రైతుసేవా కేంద్రాల నుంచి ఈ సీజన్‌లో 2.5 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు అధికారులు ప్రణాళికలు రూపొందించారు. పీఏసీఎస్‌లు, ఆర్‌ఎస్‌కేల వద్ద సుమారు 180 ధాన్యం కొనుగోలు కేంద్రాలు (పీపీసీ)ను ఏర్పాటు చేశారు. ప్రతి కేంద్రానికి ముగ్గురు చొప్పున టీఏలు, డీఈవోలు, సహాయకులను నియమించారు. ధాన్యం కొనుగోలు, ఇతర అంశాలపై ఇప్పటికే వారికి శిక్షణ అందించారు.



గరుగుబిల్లి: కొత్తపల్లి రైస్ మిల్లుకు చేరిన గోనె సంచులు



వారు రైతులకు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టారు. కొన్నిచోట్ల ఆర్‌ఎస్‌కే నుంచి పీపీసీ మధ్య 24,776.8 కిలో మీటర్ల మేర దూరం ఉన్నట్లు గుర్తించారు. ఈ మేరకు రైతులకు ఇబ్బంది లేకుండా రవాణా, హమాలీలను సిద్ధం చేశారు. మొత్తంగా 2.23 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ముందస్తు కొనుగోలుకు అధికారులు నిర్ణయించారు.

పర్యవేక్షణకు సిబ్బంది..

ఆర్‌ఎస్‌కేలో రైతులు ధాన్యం అప్పగించిన తర్వాత అవి రైస్ మిల్లులకు చేరే వరకు ప్రత్యేక సిబ్బంది పర్యవేక్షించనున్నారు. తహసీల్దార్, సివిల్ సప్లైస్ డీటీ, ఏవో, వీఆర్‌వో, వ్యవసాయ సిబ్బంది, ఇతర సచివాలయాల సిబ్బంది పర్యవేక్షణలో ధాన్యం తరలింపు జరగనుంది.

వాహనాలకు రిజిస్ట్రేషన్..

జిల్లాలోని 180 కొనుగోలు కేంద్రాలకు సంబంధించి ధాన్యం తరలింపు వాహ నాల రిజిస్ట్రేషన్లు పూర్తి కావచ్చాయి. ఆర్‌ఎస్‌కేల

(మిగతా 8వ పేజీలో..)

పీఏసీఎస్‌ల్లో పాత సంచులు..

ప్రస్తుతం 21 లక్షలకు పైగా గోనె సంచులను సిద్ధం చేశారు. అయితే గతేడాది సమస్యలు పునరావృతం కాకుండా రైతులకు నాణ్యమైన సంచులు ఇవ్వాలని అధి కారులు ఆదేశించారు. దీంతో మిల్లర్లు కొత్తవి కొన్నారు. ఇటీవల జేసీ యశ్వంత్‌కుమార్ రెడ్డి పార్వతీపురం మం డలం అడ్డాపుశీల వద్ద రైస్ మిల్లులో గోనె సంచులను పరిశీలించారు. అయితే జిల్లాలోని పలు ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘాల్లో పాత గోనె సంచులే దర్శనమిస్తున్నాయి. అధిక శాతం పనికి రాని విధంగా తయార య్యాయి. దీనిపై రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

ఘనంగా ఆరుద్ర నక్షత్ర పూజలు 8లో

రోడ్డు ప్రమాదంలో వృద్ధుడి మృతి
● నర్సిపురంలో ఘటన 7లో

మళ్లీ వచ్చాయ్!

● కొమరాడలో ఏనుగుల సంచారం

కొమరాడ, నవంబరు9(ఆంధ్రజ్యోతి): గత కొద్ది రోజులుగా గరుగుబిల్లి, జియమ్మవలస మండలాల్లో సంచరించిన ఏనుగులు మళ్లీ కొమరాడకు చేరుకున్నాయి. వన్నాం, ఈదులవలస గ్రామాల మధ్య హల్‌చల్ చేశాయి. దీంతో స్థానికులు బెంబేలెత్తిపోయారు. ఎప్పుడు ఏం జరుగుతుందోనని వారు ఆందోళన చెందుతున్నారు. పంటలకు నష్టం తప్పదని మరోవైపు అన్నదాతలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే ఈ ప్రాంతం నుంచి గజరాజుల గుంపును తరలించాలని వారు డిమాండ్ చేస్తున్నారు. కాగా పొలాలకు వెళ్లే వారు అప్రమత్తంగా ఉండాలని, కవ్వింపు చర్యలకు పాల్పడరాదని ఫారెస్ట్ అధికారులు సూచిస్తున్నారు.



పంట పొలాల్లో సంచరిస్తున్న గజరాజులు

న్యాయ సేవలను వినియోగించుకోవాలి 7లో
● ఉమ్మడి జిల్లా ప్రధాన న్యాయాధికారి బబిత

టీడీపీలో సందడి

- కమిటీల ఏర్పాటుకు కసరత్తు
- డిసెంబరుకు ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశాలు

పార్వతీపురం, నవంబరు9 (ఆంధ్రజ్యోతి): తెలుగుదేశం పార్టీలో కమిటీ ఎన్నికల సందడి నెలకొంది. గ్రామ స్థాయి నుంచి పార్లమెంట్ స్థాయి వరకు ఈ ప్రక్రియ ప్రారంభమైంది. వాస్త వంగా మహానాడుకు ముందే ఇది పూర్తి చేయాలని అధిష్ఠానం భావించి నప్పటికీ అది సాధ్యం కాలేదు. దీంతో కమిటీల ఏర్పాటుపై కొనసాగుతున్న ఉత్కంఠకు తెరతీసేందుకు పార్టీ అధిష్ఠానం ప్రత్యేక దృష్టి కేంద్రీకరించింది. దీనిలో భాగంగా ఇప్పటికే మండల స్థాయి కమిటీకి సంబంధించి ఐవీఆర్‌ఎస్ కాల్స్ ద్వారా అభిప్రాయ సేక రణ పూర్తి చేసింది. తాజాగా గ్రామస్థాయి కమిటీల ఏర్పాటుకు మెసేజ్‌ల రూపంలో అభిప్రాయాలు స్వీకరిస్తున్నారు. పార్లమెంట్ కమిటీ ఏర్పాటుకు సంబంధించి ఇటీవల విశాఖలో సమావేశం నిర్వహించారు. అధికారిక ప్రకటన లేనప్పటికీ పార్లమెంట్, మండల స్థాయి కమిటీల ఎంపిక దాదాపు పూర్తయి నట్టే అనే వ్యాఖ్యలు వినిపి స్తున్నాయి. త్వరలోనే నియోజకవర్గస్థాయి కార్య కర్తలు, నాయకులతో సమావేశమై ఎమ్మెల్యేలు లేదా మంత్రులు ప్రకటించనున్నారు. డిసెంబరు నాటికి ఈ ప్రక్రియ పూర్తి చేయాలని ఇప్పటికే టీడీపీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు ఆదేశాలు జారీ చేశారు.

ఇష్టారాజ్యంగా చేపడితే ఇబ్బందులే..

జిల్లాలో గ్రామ కమిటీల కూర్పు కొంతమంది ఇష్టారాజ్యంగా చేపడుతున్నారన్న విమర్శలు ఉన్నాయి. పార్టీ ఆవిర్భావం నుంచి సేవ చేస్తున్న కార్యకర్తలు, నాయకుల అభిప్రాయాలను పరిగణ నలోకి తీసుకోవడం లేదనే వ్యాఖ్యలు

(మిగతా 8వ పేజీలో...)

జాతీయ స్థాయికి క్రీడాకారుల ఎంపిక
● సీతానగరంలో ముగిసిన రాష్ట్ర స్థాయి చదరంగం పోటీలు 8లో

జంఝావతి కాలువకు గండి

వేర్వేరు చోట్ల దాడులు 24 మంది పేకాటరాయుళ్ల అరెస్టు 8లో

పాలకొండ జిల్లాపై సీఎం సానుకూలత 8లో
● జిల్లా సాధన సమితి వెల్లడి

సాలూరు రూరల్‌కు ముగ్గురు ట్రైనీ ఎస్‌ఐలు

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత 8లో

పరిష్కరిస్తారా?

- జిల్లాకేంద్రంలో అంతంత మాత్రంగానే తాగునీటి సరఫరా
- పడకేసిన పారిశుధ్యం
- అధ్వానంగా వీధిలైట్ల నిర్వహణ
- కొన్నాళ్లుగా పట్టణవాసులకు తప్పని ఇబ్బందులు
- నేడు నూతన కమిషనర్ బాధ్యతల స్వీకరణ
- పై సమస్యలపై దృష్టి సారించాలని విన్నపం

పార్వతీపురం టౌన్, నవంబరు9 (ఆంధ్రజ్యోతి): పార్వతీపురం మున్సిపాల్టీలో తాగునీటి సరఫరా, పారిశుధ్యం, వీధిలైట్ల సమస్యలకు మోక్షమెప్పుడో తెలియని పరిస్థితి నెలకొంది. అధికారులు, పాలకవర్గ సభ్యుల నిర్లక్ష్యం.. 30 వార్డుల్లో ప్రజలకు శాపంగా మారింది. ఏళ్లు గడుస్తున్నా పై మూడు సమస్యలు మాత్రం పరిష్కారం కావడం లేదు. పట్టణవాసులు నానా అవస్థలు పడుతున్నా పట్టించుకునే వారే కరువయ్యారు. నేడు బాధ్యతలు స్వీకరించనున్న నూతన కమిషనర్ కె.కిషోర్‌కుమార్ ఆయా సమస్యలపై దృష్టిసారించాలని స్థానికులు కోరుతున్నారు.

ఇదీ పరిస్థితి..

పార్వతీపురం మున్సిపాల్టీగా ఏర్పడి సుమారు 65 ఏళ్లు పూర్తి కావస్తోంది. గ్రేడ్-1 పురపాలక సంఘంగా ఏర్పడి 25 ఏళ్లు అవుతోంది. అయినా తాగునీటి సరఫరా సమస్యను పరిష్కరించడంలో మున్సిపల్ అధికారులు విఫలమవుతున్నారనే చెప్పాలి. సుమారు 58 ఏళ్ల కిందట గరుగుబిల్లి మండలం తోటపల్లి సమీపంలోని నాగావళి నది నుంచి పార్వతీపురం పట్టణానికి నీటి సరఫరా కోసం పథకాన్ని ప్రారంభించారు.

అయితే అప్పుడు వేసిన పైప్‌లైన్ పూర్తిగా పాడవడం, లీకులు ఇతరత్రా సమస్యలతో తాగునీటి సరఫరాలో తరచూ అంతరాయం ఏర్పడుతోంది. దీంతో అన్ని కాలాల్లోనూ ప్రజలకు ఇబ్బందులు తప్పడం లేదు. బిందెడు నీటి కోసం పరుగులు పెట్టాల్సి వస్తోంది. వేసవిలో వారం రోజులకొకసారి, శీతాకాలంలో నాలుగు రోజులకు , వర్షాకాలంలో అయితే పూర్తిగా బురదనీరు

(మిగతా 8వ పేజీలో...)



పార్వతీపురం మున్సిపల్ కార్యాలయం

టీకాతో ఆరోగ్యం

- వివిధ రకాల వైరస్‌ల నుంచి కాపాడే సంజీవిని టీకా
- పుట్టిన బిడ్డ నుంచి పదహారేళ్ల వరకు అవసరం
- ప్రాణాంతక వ్యాధుల నుంచి రక్షణ
- నేడు ప్రపంచ వ్యాధి నివారణ టీకాల దినోత్సవం

శృంగవరపుకోట, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): పిల్లలకు టీకా ఓ సంజీవిని. వారి ఆరోగ్య జీవన బాటకు ఓ పునాది. అటువంటి టీకాలను ఆరోగ్య శాఖ సిబ్బంది ఏటా అందిస్తూ వస్తున్నారు. పుట్టిన బిడ్డ నుంచి 16 సంవత్సరాలు వచ్చేవరకు వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ ద్వారా ప్రభుత్వం ఉచితంగా టీకాలను అందిస్తుంది. బీసీజీ నుంచి పెంటావాలంటీన్ వరకు అన్ని రకాల టీకాలు అందుబాటులో ఉంటున్నాయి. మల్టీపర్పస్ హెల్త్ వర్కర్ (ఏఎన్‌ఎం)లు క్రమం తప్పకుండా టీకాలన్నింటినీ అందిస్తున్నదీ లేనిదీ పీహెచ్‌సీ వైద్యులతో పాటు కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్, హెల్త్ విజిటర్ పనిచేస్తున్నారు. బుధ, శని వారాల్లో గ్రామ వార్డు సచివాలయాల పరిధిలో ఉన్న హెల్త్ సెంటర్, ఆరోగ్య ఉపకేంద్రాల వద్దకు తల్లులు చిన్నారులను తీసుకొచ్చేలా చర్యలు తీసుకుంటున్నారు. వీరికి ఆశ కార్యకర్తలు తోడ్పాటు అందిస్తున్నారు.



తల్లిదండ్రులు కూడా తమ బిడ్డల ఆరోగ్యం కోసం శ్రద్ధ పెట్టాలి. ప్రత్యేక వ్యాక్సినేషన్ (టీకా కార్యక్రమం)ను వినియోగించుకోవాలి. ఒకప్పుడు మసూచి, ఆ తరువాత పోలియో, నాలు గేళ్ల కిందట కొవిడ్-19 ప్రపంచ జనాభాను వణికించిన వైరస్‌లు. కరోనా వైరస్ మొదటి, రెండో దశలో ఎంతో మంది ప్రాణాలను హరించింది. దీన్ని ఎదుర్కొనేం దుకు భారత దేశమే వ్యాక్సిన్ (టీకా)ను కనిపెట్టింది. తద్వారా మన దేశంతో పాటు ప్రపంచ దేశాల ప్రజలను కొవిడ్ నుంచి కాపాడింది. ఈ విధంగా టీకాలు ఏటా లక్షలాది మంది ప్రాణాలను కాపాడుతున్నాయి. సోమవారం ప్రపంచ వ్యాధుల నివారణ టీకా దినోత్సవం. పలు వ్యాధులను ఎలా నివారించవచ్చు ననే విషయం గురించి అవగాహన కల్పించడం కోసం దీనిని ఏటా నవంబరు 10న జరుపుకుంటున్నాం.



ప్రజలతో స్నేహపూర్వకంగా నడుచుకోవాలి

● శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు: ఎస్పీ దామోదర్

ప్రజలతో స్నేహపూర్వకంగా నడుచుకోవాలని పోలీసులకు ఎస్పీ దామోదర్ పిలుపునిచ్చారు.ఆదివారం జిల్లాలోని పలు పోలీసు స్టేషన్లను వార్షిక తనిఖీలో భాగంగా పరిశీలించారు. స్టేషన్ ప్రాంగణాన్ని సుందరంగా, ఆహ్లాదకరంగా తీర్చిదిద్దాలని అధికారులను ఆదేశించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం పోలీసుస్టేషన్ రికార్డులు, సీడీ ఫైళ్లను పరిశీలించారు.

●సంతకవిటి, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): పోలీసుస్టేషన్‌కు వచ్చే బాధితులు, వృద్ధులు, మహిళలతో ఆప్యాయంగా పలకరించి, వారి సమస్యలను శ్రద్ధగా విని, వాటిని పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని ఎస్పీ ఏఆర్ దామోదర్ తెలిపారు. సంతకవిటి పోలీసు స్టేషన్‌ను ఎస్పీ దామోదర్ తనిఖీచేశారు. కార్యక్రమంలో డీఎస్పీ ఎస్.రాఘవులు, రాజాం పట్టణ సీఐ అశోక్‌కుమార్, ఎస్ఐ ఆర్.గోపాలరావు, ఏఎస్సై ఎమ్.వాసు దేవరావు పాల్గొన్నారు.

●రామభద్రపురం, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): శాంతిభద్రతలకు విఘాతం కలిగించి రౌడీ యాక్టివిటీస్ చేసే వారికి లాఠీ పోలీసింగ్ ఉంటుందని ఎస్పీ ఆర్.దామోదర్ హెచ్చరించారు. స్థానిక పోలీసు స్టేషన్‌లో విలేకరులతో మాట్లాడుతూ ప్రతిఒక్కరూ చట్టానికి లోబడి ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో బొబ్బిలి డీఎస్పీ భవ్యారెడ్డి, బొబ్బిలి రూరల్ సీఐ కె.నారాయణరావు, ఎస్ఐ వెలమల ప్రసాదరావు, ఏఎస్ఐ అప్పారావు పాల్గొన్నారు.

●బాడంగి, నవంబరు 9(ఆంధ్రజ్యోతి):బాడంగి పోలీసుస్టేషన్ పరిసరాలను ఎస్పీ దామోదర్ పరిశీలించారు. స్టేషన్‌లో రికార్డులను పరిశీలించారు.కార్యక్రమంలో బొబ్బిలి డీఎస్పీ భవ్యారెడ్డి, బొబ్బిలిరూరల్ సీఐ కె.నారాయణరావు, ఎస్ఐ తారకేశ్వరరావు పాల్గొన్నారు.

●రాజాం రూరల్, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి):జిల్లాలో గంజాయి అక్రమ రవాణాదారులపై ఉక్కుపాదం మోపనున్నట్లు ఎస్పీ దామోదర్ తెలిపారు. రాజాం టౌన్ సర్కిల్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాజాంలో ట్రాఫిక్ నియంత్రణకు సిబ్బందిని నియమిస్తామని తెలిపారు.పెండింగ్ కేసుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సీఐ అశోక్‌కుమార్‌ను ఆదేశించారు.

●తెర్లాం, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): ఆన్‌లైన్ మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ దామోదర్ కోరారు. తెర్లాం స్టేషన్‌లో రికార్డులను పరిశీలించారు. ఆయన వెంట ఎస్ఐ సాగర్‌బాబు ఉన్నారు.

● బొబ్బిలి, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): సైబర్ నేరాల్లో పోలీసులు అష్టకష్టాలు పడి ఛేదిస్తే బిచ్చగాళ్లు మాత్రమే పట్టుబడుతున్నారని, అసలు నేరస్థుల గుట్టు దుర్లభంగా ఉంటోందని ఎస్పీ ఏఆర్ దామోదర్ తెలిపారు.బొబ్బిలి పోలీసుస్టేషన్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ బొబ్బిలిలో ఓ ఉపాధ్యాయుడిని డిజిటల్ అరెస్టు పేరుతో బెదిరించి రూ. 22 లక్షల 18 వేలను దోచుకున్న కేసులో అరెస్టైన చైన్నైకి చెందిన నలుగురు నిందితులు నిరుపేదలని తెలిపారు. జిల్లాలో పోలీసు సిబ్బంది కొరత ఉందని తెలిపారు. సమావేశంలో బొబ్బిలి డీఎస్పీ భవ్యారెడ్డి, సీఐలు కటకం సతీష్‌కుమార్, కె.నారాయణరావు, ఎస్ఐలు రమేష్, జ్ఞానప్రసాద్ పాల్గొన్నారు.



సంతకవిటి: స్టేషన్ పరిసరాలను పరిశీలిస్తున్న ఎస్పీ దామోదర్

రేపు పశువైద్య శిబిరం

గంట్యాడ నవంబరు 9 (ఆంధ్ర జ్యోతి): మండలంలోని గింజేరులో మంగళవారం పశువైద్య శిబిరం నిర్వహించనున్నట్లు పశుసంవర్ధక శాఖ ఏడీ రెడ్డికృష్ణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎదకురాని పశువులు,ఎదకు తరచూ వస్తున్న పశువులు, గర్భకోశ వ్యాధులకు చికిత్సలు చేయనున్నట్లు తెలిపారు.

రైతులను ఆదుకోవాలి

చీపురుపల్లి, నవంబరు 9 (ఆంధ్ర జ్యోతి): మొంథా తుఫాన్ వల్ల నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని వైసీపీ ప్రచార విభాగం జిల్లా కన్వీనర్ వలిరెడ్డి శ్రీనివాసరావు కోరారు. ఆదివారం చీపురుపల్లి ఆయన విలేకరులతో మాట్లాడారు. తుఫాన్ వల్ల కురిసిన వర్షాలకు రోడ్లు దెబ్బతిన్నాయని, వరి, బొప్పాయి పంటలకు నష్టం జరిగిందన్నారు. జరిగిన పంట నష్టాన్ని సక్రమంగా అంచనా వేసి, రైతులకు నష్ట పరిహారాన్ని మంజూరు చేయాలని కోరారు.

క్రికెట్ పోటీలకు ఎంపిక

రాజాం, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): మునిసిపాలిటీ పరిధిలోని డోలపేటకు చెందిన టొంపల జగదీష్ జాతీయ స్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికయ్యాడు. ఈ మేరకు ఆదివారం డోలపేట గ్రామస్థులు జగదీష్ సత్కరించారు. ఈ సందర్భంగా రంగస్థల కళాకారుడు గులివింద ఆదినారాయణ రూ.10వేలు, చీమల హరి రూ.ఐదు వేలు అందజేశారు. కార్యక్రమంలో గులివిందల షణ్ముఖరావు, కొంపిల్ల రవీంద్రకుమార్, చీమల హరి, డోల వాసు దేశరావు పాల్గొన్నారు.

నైతిక విలువలు నేర్చుకోవాలి

గంట్యాడ నవంబరు 9 (ఆంధ్రజ్యోతి) విద్యార్థి దశ నుంచే నైతిక విలువలు నేర్చుకోవాలని సుపథ వ్యవస్థాపకుడు యూవీఎస్ రాజు తెలిపారు. ఆదివారం లక్కిడాం జడ్పీ పాఠశాలలో విద్యార్థులకు నిర్వహించిన సుపథ ప్రతిభ పరీక్షలకు ఎనిమిది పాఠశాలల నుంచి 110 మంది విద్యార్థులు హాజరయ్యారు. అనంతరం ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలోని ఏఎంసీ మాజీ డైరెక్టర్ లచ్చిరెడ్డి కృష్ణ, ఉపాధ్యాయులు గుప్తా, సుపథ కార్య నిర్వాహక సభ్యులు రమణ పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడికి గ్లోరి అవార్డు

రాజాం రూరల్, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కంచరాం జడ్పీ ఉన్నత పాఠశాల భౌతికశాస్త్ర ఉపాధ్యాయుడు పండూరు వేణుగోపాల్‌కు నేషనల్ గ్లోరి అవార్డు దక్కింది. విశాఖలో ఆదివారం రాత్రి జరిగిన కార్యక్రమంలో వేణుగోపాల్‌కు అవార్డుతోపాటు ప్రసంశాపత్రం అందజేశారు. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడం, సైన్స్ ప్రాజెక్టుల నిర్వహణ ద్వారా జాతీయ, అంతర్జాతీయ అవార్డులు దక్కించుకుని జిల్లాలో సైన్స్ అభివృద్ధికి చేస్తున్న కృషిని గుర్తించి ఈ అవార్డుకు జిల్లాలోని రామభద్రపురానికి చెందిన కమ్యూనిటి డెవలప్‌మెంట్ సెంటర్ నిర్వాహకులు వేణుగోపాల్‌కు ఎంపికచేశారు.

నీతి పద్యాలు నేర్చుకోవడంతో సత్ప్రవర్తన

రాజాం, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): చిన్నతనంలో నీతి పద్యాలను నేర్చుకోవడం వల్ల సత్ప్రవర్తన పెంపొందించుకోవచ్చని సారధిశ్రీ విజయ కోదండ ఆశ్రమం అధ్యక్షులు టీటీవీ రమణమూర్తి తెలిపారు. రాజాంలోని స్థానిక వికాసతరంగణి శాఖ ఆధ్వర్యంలో నియోజకవర్గంలో ప్రైవేటు పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు నైతిక విలువలు పెంపొందించడం, నీతి క్రమశిక్షణకు, విశ్లేషణాత్మక, విమర్శనాత్మక శక్తిని పెంపొందించేందుకు నీతి పద్యాల పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో గెడ్డాపు శ్రీలక్ష్మి, కర్రి సీతారత్నం, ఈసర్ల మురళి, పట్నాన కృష్ణ, మజ్జి సత్యం, దాసరి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఆలయాల నిర్మాణాలకు ఆర్థిక సాయం

భోగాపురం, నవంబరు9(ఆంధ్రజ్యోతి): మండలంలోని ముంజేరు, కొంగవాని పాలెంల్లో నిర్మిస్తున్న ఆలయాలకు మార్క్‌ఫెడ్ చైర్మన్, నెల్లిమర్ల నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి కర్రోతుబంగార్రాజు ఆదివారం రూ.60వేలు విరాళంగా అందజేశారు. ఈసందర్భంగా ముంజేరు సూర్యనారాయణ స్వామిని ఆయన దర్శించుకొన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ దంతులూరి సూర్యనారాయణరాజు, ఎంపీటీసీ పిడుగు వెంకటసత్యం, తదితరులు పాల్గొన్నారు.

సామాజిక న్యాయం కోసం అంబేడ్కర్ కృషి

● రాజాం ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్



రాజాం: సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందజేస్తున్న కోండ్రు మురళీమోహన్

సంతకవిటి, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): బాబాసాహెబ్ అంబేడ్కర్ భారత రాజ్యాంగ నిర్మాతగా మాత్రమే కాకుండా సామాజిక న్యాయం కోసం అహర్నిశలు కృషి చేసిన మహానుభావుడని రాజాం ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ తెలిపారు. ఆదివారం మండలంలోని తలతంపరలో ఏర్పాటు చేసిన భారతరత్న అంబేడ్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేడ్కర్ ఆలోచనా విధానం నేటి తరానికి ఆదర్శప్రాయమని తెలిపారు. అనంతరం సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో రాజాం వాణిజ్య విభాగం అధ్యక్షులు వల్లూరు గణేష్, టీడీపీ మండలాధ్యక్షుడు గట్టి భాను, పీఏసీఎస్ అధ్యక్షులు చెలికాని మహేష్‌కుమార్, సమతం శ్రీనివాసరావు, కాకరాపల్లి బండారు రామకృష్ణ, గురవాన నారాయణరావు, శంకరరావు పాల్గొన్నారు.

●రాజాం,నవంబరు9(ఆంధ్రజ్యోతి):కులాల్లో ఐక్యతగాఉంటేనే సంఘాలు బలంగా ఉంటాయని ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ తెలిపారు. మునిసిపాలిటీ పరిధిలో గల 14వ వార్డు ఆదర్శనగర్‌కాలనీలో అఖిల గాండ్లతెలికుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కమిటీ హాల్‌ను ప్రారంభించారు. అనంతరం శిష్టకరణ కుల సంఘం వనమహోత్సవంలో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో సంఘం నాయకులు కల్లెపల్లి శ్రీనివాసరావు అల్లిన మురళి, ఉరిటి శశిభూషణరావు, బలివాడ శ్రీనివాసరావు, కుప్పిలిరమేష్, నాగేంద్ర పాల్గొన్నారు.అనంతరం టీడీపీ కార్యాలయంలో కమీషనర్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన ఆకురాతి రామచంద్రరావు ఎమ్మెల్యేను కలిశారు. కాగా 11 మందికి సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీడీపీపట్టణాధ్యక్షుడు నంది సూర్యప్రకాష్‌రావు, గురవాన నారాయణరావు, దుప్పలపూడి శ్రీనివాసరావు, గోపి, పెంకి గౌరీశ్వరావు, కిమిడి అశోక్‌కుమార్, పిన్నింటి మోహన్‌రావు, పైల వెంకటరమణ లక్షుభుక్త కృష్ణమూర్తి పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయం

●నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగమాధవి



మహిళలతో ఎమ్మెల్యే లోకం నాగమాధవి

నెల్లిమర్ల, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయమని నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం నాగమాధవి తెలిపారు. బొప్పడాం పంచాయతీ అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. శనివారం రాత్రి మండలంలోని బొప్పడాంలో మనప్రజలతో-మన ఎమ్మెల్యే కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా బొప్పడాంతోపాటు బుచ్చన్నపేటలో పర్యటించారు. గ్రామస్థులతో మాట్లాడుతూ సీసీ రోడ్లు, డ్రెయిన్లు, తాగునీరు, మౌలిక వసతులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో జనసేన నాయకులు చనమల్లు వెంకటరమణ, కరుమజ్జి గోవిందరావు, టీడీపీ నాయకులు బొంతు వెంకటరమణ, అంబల్ల సత్యనారాయణ, అంబళ్ల అనసూయ, కోరాడరమేష్,అంబల్ల అప్పలనాయుడు, గోవిందరావు, గదల అచ్చెంనాయుడు, దుర్గాసి శేఖర్, సర్పంచ్ అంబల్ల కిరణ్, ఎంపీటీసీ పురుషోత్తం పాల్గొన్నారు.

రహదారిని అభివృద్ధిచేయాలి

భోగాపురం, నవంబరు9(ఆంధ్రజ్యోతి): భోగాపురం నుంచి ముక్కాం వెళ్లే ఆర్అండ్‌బీ రహదారిలో తుప్పలు తొలగింపు పనులను ఎమ్మెల్యే లోకంనాగమాధవి ఆదివారం పరిశీలించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ రోడ్డుకు ఇరువైపుల తుప్పలు పెరిగి పోవడంతో రాకపోకలు సాగించేవారికి ఇబ్బందికరంగా ఉందని తెలిపారు. వాహనచోదకులకు ఇబ్బందులుకలకుండా ఉండేలా తుప్పలు పూర్తిగా తొలగించి రహదారి అభివృద్ధి చేయాలని సూచించారు.

అభివృద్ధిలో టౌన్‌ప్లానింగ్ కీలకం

●ఏపీ టౌన్ ప్లానింగ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేశ్వరరావు



మాట్లాడుతున్న వెంకటేశ్వరరావు

విజయనగరం టౌన్, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి):అభివృద్ధిలో టౌన్‌ప్లానింగ్ విభాగం కీలకమైందని, క్షేత్రస్థాయి విధి నిర్వహణలో అనేక ఒత్తిళ్లు, సవాళ్లు ఎదుర్కోవాల్సి వస్తోందని ఏపీ టౌన్ ప్లానింగ్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు వెంకటేశ్వరరావు తెలిపారు. ఆదివారం విజయనగరంలో అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశం జరిగింది. ఈసందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ టౌన్‌ప్లానింగ్‌కు క్షేత్రస్థాయి సిబ్బంది కొరత ఉందని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌నుంచి బిల్డింగ్‌ఇన్‌స్పెక్టర్ పోస్టులు భర్తీకావడం లేదని తెలిపారు. వార్డు ప్లానింగ్ సెక్రటరీలకు బిల్డింగ్ ఇన్‌స్పెక్టర్ ఇన్‌చార్జి అధికారాలు కల్పించారని, వారికి పూర్తిస్థాయిలో పదోన్నతులు కల్పిస్తే క్షేత్రస్థాయి సమస్యలు చాలావరకూ పరిష్కారం అవుతాయని చెప్పారు. సమావేశంలో అసోసియేషన్ ప్రతినిధులు మోహన్ బాబు, వసీంబేగ్, అబ్దుల్ సత్తార్, నాయుడు, రమణమూర్తి, వెంకటేశ్వరావు, కృష్ణ, రతన్‌రాజు, సునీత,మతీన్ పాల్గొన్నారు.

అన్నిరకాల వివక్షతను నిర్మూలించాలి

●డీబీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిట్టిబాబు



మాట్లాడుతున్న చిట్టిబాబు

విజయనగరం దాసన్నపేట, నవంబరు9 (ఆంధ్రజ్యోతి):అన్నిరకాల వివక్షతలను, పేదరికం, ఆకలిచావులను నిర్మూలించాలని, పౌరులకు సామాన్య భద్రత కల్పించడం ప్రాథమిక హక్కేనని దోహ సదస్సులో చర్చించినట్లు దళిత బహుజన శ్రామిక యూనియన్(డీబీఎస్‌యూ) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిట్టిబాబు తెలిపారు. పౌరులు సామాజిక భద్రత మానవహక్కేనని చెప్పారు.ఆదివారం కణపాక యూత్ హాస్టల్‌లో దోహాసదస్సు జరిగిన కార్యక్రమంపై విలేకరులతో మాట్లాడారు.యూఎన్‌వో సెక్రటరీ జనరల్ ఆంథోనియా గుటరస్ అధ్యక్షతన ప్రారంభమైన సదస్సు ఈనెల ఏడో తేదీ వరకూ కొనసాగిందని,193 దేశాల అధికార ప్రతినిధులతోపాటు స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారని చెప్పారు.ఉమ్మడిరాష్ట్రం నుంచి తాను హాజరవ్వడం ఎంతో ఆనందాన్ని ఇచ్చిందన్నారు. కార్యక్రమంలో చైల్డ్‌రైట్స్ ప్రతినిధి భవిరెడ్డి శంకరరావు, డీబీఎస్‌యూ కార్యదర్శి రాజు, సూర్యచంద్ర, వరలక్ష్మి, పార్వతి, కెన్నడీ పాల్గొన్నారు.

న్యాయసేవలను వినియోగించుకోవాలి

● జిల్లా ప్రధాన న్యాయాధికారి బబిత



మాట్లాడుతున్న బబిత

డెంకాడ, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): జిల్లా న్యాయసేవాధికార సంస్థ అందించే సేవలను ప్రజలు వినియోగించుకోవాలని జిల్లా ప్రధాన న్యాయాధికారి ఎం.బబిత సూచించారు. మండలంలోని డి.కొల్లామ్‌లో జాతీయ న్యాయ సేవల దినోత్సవం పురస్కరించుకుని జిల్లా న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా బబిత చట్టాలు, న్యాయసేవాధికార సంస్థ ప్రజలకు అందించే సేవల గురించి వివరించారు. సంస్థ కార్యదర్శి ఎ.కృష్ణప్రసాద్ తమ సంస్థ అందించే సేవలను వివరించారు. న్యాయసలహాల కోసం తమను సంప్రదించాలని సూచించారు. డీఎస్పీ గోవిందరావు వివిధ చట్టాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో భోగాపురం రూరల్ సీఐ రామకృష్ణ, ఎస్ఐ సన్యాసినాయుడు, తహసీల్దార్ రాజారావు, ఎంపీడీవో భవాని, సర్పంచ్ అట్టాడ కృష్ణ పాల్గొన్నారు.

అయ్యప్పస్వామికి క్షీరాభిషేకం



స్వామివారి తిరువీధిలో పాల్గొన్న అయ్యప్పస్వాములు

రాజాం రూరల్, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని శాస్తా సమాజంలో అయ్యప్పస్వామికి ఆదివారం క్షీరాభిషేకం నిర్వహించారు. మండలదీక్ష కార్యక్రమంలో భాగంగా శాస్తాసమాజం పీఠాధిపతి ఉమాపతి శేష గురుస్వామి సారధ్యంలో స్వామివారికి తొలుత పంచామృతాభిషేకం చేశారు. వేదపండితుల ఆధ్వర్యంలో 500 లీటర్లతో పాలతో అయ్యప్పను అభిషేకించారు. ఆదివారం రాత్రి స్వామివారి తిరువీధి ఉత్సవాన్ని నిర్వహించారు.

ఎస్.కోట సూర్యదేవాలయంలో కల్యాణం

శృంగవరపుకోట, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): శృంగవరపుకోట పుణ్యగిరి రోడ్డులోని సూర్యనారాయణ ఆలయంలో ఆదివారం 43వ వార్షికోత్సవం పురస్కరించుకుని కల్యాణం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్మకర్త ముక్కు జానకీబాయి ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం ఏర్పాటుచేశారు.

రోడ్డుకు ఇరువైపులా మొక్కల తొలగింపు

గరివిడి, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): గరివిడి కోనేరు రహదారికి ఇరువైపులా పెరిగిన పిచ్చిమొక్కలను ఎస్ఐ లోకేశ్వరరావు ఆధ్వర్యంలో ఆదివారం యంత్రం సహాయంతో తొలగించారు. రోడ్డు ప్రమాదం జరిగేప్రాంతాల్లో ప్రమాదాలు నివారించేందుకు చర్యలుచేపడుతున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు. ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి రోడ్డుకు ఇరువైపులా మొక్కలను తొలగించినట్లు తెలిపారు.

విజయనగరంలో ఖోఖో పోటీలు



ఖోఖోపోటీలు జరుగుతున్న దృశ్యం

విజయనగరం టౌన్, నవంబరు9(ఆంధ్రజ్యోతి): విజయనగరంలోని విజ్జీ క్రీడా మైదానంలో 69వ స్కూల్ గేమ్స్‌లో భాగంగా రెండోరోజు ఆదివారం ఖోఖో పోటీలు కొనసాగుతున్నాయి. అండర్-19 విభాగంలో భాగంగా 13 జిల్లాల నుంచి బాలబాలికలు జట్లుపాల్గొన్నాయి. 13 జట్లు నుంచి రన్నర్,విన్నర్ జట్లు సోమవారంజరగబోయే ఫైనల్‌కు చేరుతాయని నిర్వాహకులు గోపాల్ తెలిపారు

సందడిగా వనభోజనాలు



గరివిడి: నృత్యాలు చేస్తున్న బాలికలు

గరివిడి/భోగాపురం, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): గరివిడి మండలంలోని పలు గ్రామాల్లోని తోటల్లో కార్తీకమాసం పురస్కరించుకుని ఆదివారం పిక్నిక్ సందడి నెలకొంది. భోగాపురం సమీపంలో ఆదివారం శ్రీకామాక్షి విశ్వబ్రాహ్మణ సహకార సంఘం ఆధ్వర్యంలో వన సమమరాధన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో అధ్యక్షులు పోలవరపు ప్రకాశ్, కుప్పిలి నారాయణరావు, కదంబ శ్రీరాం మూర్తి, ఆర్.సత్తిబాబు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువతి దుర్మరణం

శ్రీకాకుళం రూరల్, నవంబరు 9(ఆంధ్రజ్యోతి): శ్రీకాకుళం రూరల్ మండల పరిధిలో హైవేపై కొత్తరోడ్డు దాటుతున్న వ్యక్తిని బైక్ ఢీకొంది. ఆదివారం జరిగిన ఈ ఘటనలో ఎస్.కోట పరిధిలోగల పుణ్యగిరికి చెందిన ఓ యువతి దుర్మరణం పాలైంది. బైక్ నడుపుతున్న వ్యక్తి తీవ్రగాయాలయ్యాయి. రూరల్‌స్టేషన్ పోలీసుల కథనం మేరకు.. ఎస్.కోటలోని పుణ్యగిరి ప్రాంతానికి చెందిన వినుకోట శ్రీనివాసరావు(30), నామాల వేణు(22) బైక్‌పై ఆదివారం రాత్రిహైవేపై శ్రీకాకుళం మీదుగా వెళ్తున్నారు. అదే రోడ్డులో ఒడిశాకు చెందిన లారీని పెట్రోల్‌బంకు సమీపంలో నిలిపి డ్రైవర్ అవతల రోడ్డుకు వెళ్లాడు. ఆ ప్రాంతంలో పెద్దగా వెలుతురులేదు.అదేసమయంలో అటుగా బైక్‌పై వస్తున్న శ్రీనివాసరావు లారీడ్రైవర్‌ను ఢీకొట్టాడు. ఈ ఘటనలో బైక్‌పై ఉన్న శ్రీనివాసరావు.. ఆయన వెనుక కూర్చొన్న వేణు, లారీడ్రైవర్ కిందపడ్డారు. అయితే ఈ ఘటనలో వేణుకు మాత్రం తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతిచెందింది.శ్రీనివాసరావుతోఆటు లారీడ్రైవర్ కూడా గాయపడ్డారు. సమాచారం అందుకున్న హైవేపెట్రోలింగ్ పోలీసులు ఘటనాప్రాంతానికి చేరుకుని విషయాన్ని రూరల్‌స్టేషన్ పోలీసులకు,అంబులెన్స్‌కు తెలిపారు. క్షతగాత్రుడు శ్రీనివాసరావును ప్రభుత్వ సర్వజనఆసుపత్రిలో చేర్పించారు. యువతి వేణు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం శ్రీకాకుళంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి మార్చురీకి తరలించారు.ఈ మేరకు రూరల్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

నర్సిపురం వద్ద వృద్ధుడు ..

పార్వతీపుర రూరల్, నవంబరు9 (ఆంధ్రజ్యోతి): నర్సిపురం వద్ద ఆదివారం జరిగిన రోడ్డుప్రమాదంలో వృద్ధుడు ఎం.దుర్గయ్య (65)మృతి చెందాడు. ఇందుకు సంబంధించిన వివరాల్లోకి వెళితే.. నర్సిపురం నుంచి పార్వతీపురం పట్టణానికి వస్తున్న ఎం.దుర్గయ్యను ద్విచక్ర వాహనం ఢీకొంది. దీంతో అతడు తీవ్ర గాయాలపాలయ్యాడు. జిల్లా కేంద్ర ఆసుపత్రికి తరలించినప్పటికే ఆయన మృతి చెందాడు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదుచేశారు.

గాయపడిన రిటైర్డ్ టీచర్..

మక్కువ రూరల్, నవంబరు9 (ఆంధ్రజ్యోతి)ఆర్టీసీ బస్సు ఢీకొని ఈనెల 4న తీవ్ర గాయాలపాలైన మక్కువకు చెందిన రిటైర్డ్ ఉపాధ్యాయుడు ఆకుల తవిటినాయుడు విశాఖపట్నంలోని ఒక ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం మృతిచెందారు. మక్కువ నాలుగు రోడ్ల జంక్షన్‌లో రోడ్డు దాటుతుండగా సాలూరు నుంచి దుగ్గేరు వెళ్తున్న ఆర్టీసీ బస్సు అతడిని ఢీ కొంది. దీంతో ఎడమ వైపున కాలు విరిగడంతో పాటు కుడి కాలికి తీవ్ర గాయమైంది. గాయపడిన తవిటినాయుడును తొలత విజయనగరం తరలించి ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్చి చికిత్స అందించారు. పరిస్థితి విషమంగా మారడంతో విశాఖట్నంలోని ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్సపొందుతూ ఆదివారం మృతి చెందారు.

లారీని బైక్ ఢీకొని ఇద్దరికి గాయాలు

దత్తిరాజేరు,నవంబరు 9(ఆంధ్రజ్యోతి):మండలంలోని మరడాం సమీపంలో గల జాతీయరహదారిపై ఆదివారం ఆగిఉన్న లారీని బైకు ఢీకొన్న సంఘటన ఇద్దరికి గాయాలయ్యాయి. స్థానికుల కథనం మేరకు... రామభద్రపురం వైపు నుంచి వస్తున్న లారీ టీటైమ్ వద్ద పక్కన నిలిపారు. అదే సమయంలో మరడాం వైపునుంచి వస్తున్న బైక్ వెనుక నుంచి లారీని ఢీకొంది. దీంతో పెదమానాపురం గ్రామానికి చెందిన గొటివాడ అభి తలకు, కడియాల సుశాంత్ కాలికి గాయాలయ్యాయి.క్షతగాత్రులనుగజపతినగరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. బూర్జవలస పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

లారీని బస్సు ఢీకొని..

మండలంలోని మరడాంసమీపంలో జాతీయరహదారిపై ముందు లోడ్‌తో వెళ్తున్న లారీని వెనుక నుంచి బస్సుఢీకొంది.బొబ్బిలి వైపు నుంచి విశాఖ వైపు వెళ్తున్న బస్సు లారీని ఢీకొనడంతో బస్సులో ఉన్న ఇద్దరికి స్వల్ప గాయాలయ్యాయి. బూర్జవలస పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

కాలువలోకి దూసుకుపోయిన ట్రాక్టర్

రాజాం రూరల్, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): రాజాం-బొబ్బిలి రోడ్‌లో ఒమ్మి సమీపంలో ఓ ట్రాక్టర్ రోడ్డు పక్కన కూరగాయల షాపు వద్ద ఆగిఉన్న ద్విచక్రవాహనాలను ఢీకొని పక్కనే ఉన్న కాలువలోకి దూసుకుపోయిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. రాజాం ఎస్ఐ రవికిరణ్ కథనం మేరకు.. తెర్లాం మండలంలోని నందిగాం గ్రామానికి చెందిన చెరకూరి గణేష్ ఒమ్మి గ్రామ పరిసరాల్లో రోడ్డుపక్కన ఉన్న కూరగాయల దుకాణం వద్ద తన ద్విచక్రవాహనాన్ని నిలిపి కూరగాయలు కొనుగోలు చేస్తున్నాడు. అదే సమయంలో రాజాం నుంచి రామభద్రపురం వైపువస్తున్న ట్రాక్టర్ ఆగిఉన్న గణేష్, బోణంగి శ్రీహరానాయుడులకు చెందిన రెండు ద్విచక్ర వాహనాలను ఢీకొంది. ఈక్రమంలో ట్రాక్టర్ సాగునీటి కాలువలోకి దూసుకుపోయాడు. దీంతో శ్రీహరినాయుడు, కూరగాయల వ్యాపారి పల్లా నరశమ్మ తీవ్ర గాయాలపాలయ్యారు. ద్విచక్రవాహనాలు దెబ్బతిన్నాయి. గాయపడిన ఇద్దరిని 108 వాహనంలో రాజాం ఏరియా అసుపత్రిలో తరలించారు. ఎస్ఐ రవికిరణ్ కేసు నమోదు చేశారు.

మైనర్లకు వాహనాలు ఇస్తే చర్యలు

విజయనగరం క్రైమ్, నవంబరు9 (ఆంధ్రజ్యోతి): మైనర్లకు వాహనాలు ఇస్తే యజమానులు, తల్లిదండ్రులపై కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని ట్రాఫిక్ సీఐ సూరినాయుడు హెచ్చరించారు. ఆదివారం విజయనగరంలోని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో ట్రాఫిక్ పోలీసుల తనిఖీల్లో పట్టుబడినమైనర్లు, వారి తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనర్లకు వాహనాలు ఇవ్వడం వల్ల ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయన్నారు. రెండోసారి పట్టబడితే వాహనాలు సీజ్ చేస్తామని హెచ్చరించారు. కార్య క్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ భాస్కరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

తడి,పొడి చెత్త వేరుచేసి ఇవ్వాలి

విజయనగరం టౌన్, నవంబరు9(ఆంధ్రజ్యోతి): పారిశుధ్య సిబ్బందికి తడి, పొడిచెత్తను వేరుచేసిఅందజేయాలని నగరపాలకసంస్థ కమిషనర్ పి.నల్లనయ్య కోరారు. ఆదివారం విజయనగరంలోని పలు కూడళ్లల్లో జరుగుతున్న పారిశుధ్య పనులను పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరంలో పారిశుధ్య నిర్వహణ ప్రక్షాళన శతశాతం జరిగేలా నిత్యం దృష్టి సారిస్తున్నామని తెలిపారు. నగరంలో అన్ని డివిజన్లలో పారిశుధ్య సిబ్బంది పూర్తిస్థాయిలో ఉన్నారని తెలిపారు. ఎక్కడైనా చెత్త సేకరణ జరగకపోతే సంబంధిత శానిటరీ ఇన్‌స్పెక్టర్‌కు సమాచారం ఇవ్వాలని కోరారు.

మోదీ విధానాలతోనే రైతుల ఆత్మహత్యలు



మాట్లాడుతున్న కృష్ణయ్య

శృంగవరపుకోట, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ విధానాలతో దేశంలో రైతుల ఆత్మహత్యలు పెరుగుతున్నాయని రైతు సంఘం రాష్ట్రఅధ్యక్షుడు వి. కృష్ణయ్య ఆందోళనవ్యక్తంచేశారు. ఆదివారం శృంగవరపుకోటలో ఏపీ రైతు సంఘం జిల్లా మహాసభలను నిర్వహించారు. తొలుత ఆర్టీసీ కాంప్లెక్స్ నుంచి దేవిబొమ్మ కూడలివరకు ర్యాలీ చేపట్టారు.అనంతరం ఓ కళ్యాణ మండపంలో ఏర్పాటుచేసిన కామ్రేడ్ సీతారాంఏచూరి ప్రాంగణంవద్ద జెండా ఆవిష్కరించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ దేశంలో వ్యవసాయం గిట్టుబాటు కాకపోవడంతో రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని తెలిపారు.ఈమేరకు పలు తీర్మానాలు చేశారు.అనంతరం జిల్లాకార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్ష, కార్యదర్శులుగా సింగిరెడ్డి గోపాలం, బుద్ధరాజు రాంబాబు, ఉపాధ్యక్షులుగా చల్లాజగన్, ఎల్.ఆదినారాయణమూర్తి, సహాయ కార్యదర్శులుగా పైడినాయుడు, శిరికి శ్రీరామమూర్తి కోశాధికారిగా గొంప కృష్ణ మూర్తిలను ఎన్నుకున్నారు.

బొడ్డవరలో నిర్వాసితుల నిరసన దీక్షలు

ఎస్.కోట రూరల్, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): పోలీసులు కేవలం జిందాల్ నిర్వాసితులపై మాత్రమే సెక్షన్ 30అమలుచేస్తున్నారని, మిగతా సభలు, సమావేశాలు,ర్యాలీలకు ఆ సెక్షన్ వర్తింపజేయడంలేదని జిందాల్ నిర్వాసితులు వాపోయారు. తాము 143రోజులుగా శాంతియుత నిరసన నిరసన తెలుపు తున్నమని పేర్కొన్నారు. ఆదివారం బొడ్డవరలో ఏర్పాటుచేసిన శిబిరంలో నిరసన దీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాంతియుతంగా నిరసన తెలియజేస్తుంటే తమపైనే పోలీసులు ఎందుకు వేధింపులకు పాల్పడుతున్నారని, తాము ఏం అన్యాయం చేశామని వాపోయారు. భూములు పోయిన హరిజన, గిరిజన మైనార్టీలను ప్రభుత్వాలు, అధికారులు పట్టించు కోకపోవడం తమ దౌర్భాగ్యమని వాపోయారు. ఇక న్యాయస్థానాలే తమకు దిక్కు అని తెలిపారు.

ధాన్యం కొనుగోలుకు సర్వం సిద్ధం

(ఐదో పేజీ తరువాయి)

నుంచి రైస్ మిల్లులకు ధాన్యం తరలించనున్నారు. ఇదిలా ఉండగా రైతుసేవా కేంద్రాలు, పీఏసీఎస్‌ల్లో టార్పాలిన్లు సిద్ధం చేశారు. ధాన్యం కొనుగోలు చేసిన సమయంలో వర్షాలు కురిసినట్లయితే నిల్వలు తడిసిపోకుండా ముందస్తు ఏర్పాట్లు చేశారు.

ముంచిన తుఫాన్..

మొంథా తుఫాన్ కారణంగా జిల్లాలో చాలాచోట్ల ధాన్యం నిల్వలు తడిసిపో యాయి. దీంతో రైతులు వాటిని ఇతర జిల్లాల వ్యాపారులకు విక్రయిస్తున్నారు. ఇదే అదనుగా దళారులు 80 కిలోల కామన్ రకం ధాన్యం బస్తాను రూ.1350కు కొనుగోలు చేస్తున్నారు. పార్వతీపురం, బలిజిపేట, పాలకొండ తదితర మండలాల్లో ఈ పరిస్థితి నెలకొంది. ఆరబెట్టిన ధాన్యానికి మరో రూ.వంద అదనంగా జోడించి వ్యాపారులు రైతులకు చెల్లిస్తున్నారు. పంటను నిల్వ చేసుకునే పరిస్థితి లేకపోవడంతో అన్నదాతలు తప్పనిసరి పరిస్థితుల్లో వ్యాపారులకే ధాన్యం విక్రయిం చాల్సి వస్తోంది. ప్రస్తుతం వాతావరణం అనుకూలంగా ఉండడంతో వచ్చేవారం జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించనున్నారు. ఈ లోపు రైతులు తొందరపడకుండా ఉంటే వారి శ్రమకు తగిన ఫలితం దక్కుతుందనే అభిప్రాయం సర్వత్రా వ్యక్తమవుతోంది.

ప్రారంభమైన వరి కోతలు..

మక్కువ రూరల్: జిల్లాలోని పలు ప్రాంతాల్లో వరి కోతలు ప్రారంభమ య్యాయి. ఈ నెలాఖరుకు ఇది పూర్తవుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. మక్కువ మండలంలో సుమారు 12వేల ఎకరాల్లో రైతులు వరిసాగు చేపట్టగా.. 25వేల మెట్రిక్ టన్నుల వరకు దిగుబడి వచ్చే అవకాశాలున్నాయి. ఈ నేపథ్యంలో మండలంలో 14 ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపారు. కాగా గిరిజన ప్రాంతాల్లో ఐటీడీఏ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు చేయనున్నారు.

వచ్చేవారం ప్రారంభం..

వచ్చేవారం ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తాం. ఈ లోపుగా ధాన్యం నిల్వలను ఎలా భద్రపరచుకోవాలో ఇప్పటికే వ్యవసాయశాఖ సిబ్బంది ద్వారా రైతులకు అవగాన కల్పించాం.

-యశ్వంత్‌కుమార్‌రెడ్డి, జాయింట్ కలెక్టర్

నిబంధనల మేరకు..

నిబంధనలు, నాణ్యతా ప్రమాణాల మేరకు ఖరీఫ్ ధాన్యం కొనుగోలు చేస్తాం. రైస్ మిల్లులు, కొనుగోలు కేంద్రాల్లో ముందస్తు చర్యలు చేపట్టాం. క్షేత్రస్థాయిలో సిబ్బందికి శిక్షణ అందించాం. ధాన్యం కొనుగోలుకు సంబంధించి కొద్ది రోజుల్లో నిర్ణయం తీసుకుంటాం. తేమ శాతం 17లోపు ఉండేలా రైతులు చూసుకోవాలి. సాధారణ రకం క్వింటా రూ. 2,369, గ్రేడ్-ఏ రకం క్వింటా రూ.2,389గా ప్రభుత్వం ధర నిర్ణయించింది. ధాన్యం విక్రయించిన 24 గంటల్లోనే రైతుల ఖాతాల్లోకి నగదు మొత్తం జమవుతుంది.

-కె.శ్రీనివాస్, మేనేజర్, సివిల్ సప్లైస్, పార్వతీపురం మన్యం జిల్లా

టీడీపీలో సందడి

(5వ పేజీ తరువాయి)

వినిపిస్తున్నాయి. ఎన్నికలకు ముందు, ఆ తర్వాత వైసీపీ నుంచి టీడీపీలోకి వచ్చిన కొంత మంది నాయకులు ఇష్టారాజ్యంగా వ్యవహరి స్తున్నారు. కమిటీల ఏర్పాట్లలో అంతా తామే కీలకమని చెబుతూ.. పార్టీ సీనియర్ కార్యకర్తలు, నాయకులను అవమానించే పరిస్థితి కొన్ని నియో జకవర్గాల్లో ఉంది. ఇటువంటి పరిస్థితికి చెక్ పెట్టకపోతే క్షేత్ర స్థాయిలో ఇబ్బందులు తప్పవు. ఈ ప్రభావం స్థానిక ఎన్నికలపై పడే అవకాశం ఉన్న నేపథ్యంలో అధిష్ఠానం ప్రత్యేక దృష్టి సారిం చాల్సి ఉందని జిల్లా నేతలు అభిప్రాయపడుతున్నారు. పట్టణ కమిటీలపై కూడా శ్రద్ధ చూపి పార్టీకి సేవ చేసిన వారికి ప్రాధాన్యం ఇవ్వాలని వారు కోరుతున్నారు.

పరిష్కరిస్తారా?

(5వ పేజీ తరువాయి)

సరఫరా చేస్తున్నారు. ఈ క్రమంలో ప్రజారోగ్యం దెబ్బతింటోంది.
● జిల్లా కేంద్రంలో అనధికారికంగా 80 వేలకు పైగా జనాభా ఉంటారనేది వాస్తవం. పట్టణ విస్తరణ శరవేగంగా జరగడంతోపాటు రియల్ ఎస్టేట్ కాలనీలు పుట్టగొడుగుల్లా వెలుస్తున్నాయి. జనాభా సంఖ్య మరింత పెరుగుతుంది. అయితే పారిశుధ్య నిర్వహణ అనేది ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మారింది. ఎక్కడికక్కడ చెత్తకుప్పలు దర్శనమిస్తుండగా.. కాలువలు పూడికలతో నిండాయి. మున్సిపాల్టీలో శాశ్వత, కాంట్రాక్ట్ పారిశుధ్య కార్మికులు 130 మందే ఉండడంతో వారిపై పనిభారం పెరుగుతోంది. ● పట్టణంలో వీధి లైట్ల నిర్వహణ అధ్వానంగా మారింది. సుమారు 15 ఏళ్ల కిందట ప్రైవేట్ వ్యక్తులకు ఈ బాధ్యతలు అప్పగించారు. అయితే సెంటర్ లైటింగ్, వీధి లైట్ల నిర్వహణపై అధికారుల పర్యవేక్షణ కొరవడింది. దీంతో దీపాలు ఎప్పుడు వెలుగుతాయే తెలియని పరిస్థితి. మరోవైపు ప్రైవేట్ సంస్థకు మున్సిపాల్టీ సుమారు రూ.20 లక్షల వరకు బకాయి పడింది. లైటింగ్ నిర్వహణ చేపడుతున్న కార్మికులకు మూడు నెలలు గా జీతాలు చెల్లించడం లేదు. మొత్తంగా రాత్రి వేళల్లో పట్టణ వాసులకు అవస్థలు తప్పడం లేదు.

దిబ్బగుడ్డివలసలో ఎస్పీ పల్లెనిద్ర



గ్రామస్థులతో మాట్లాడుతున్న ఎస్పీ దామోదర్ రెడ్డి

బొబ్బిలి రూరల్, నవంబరు9 (ఆంధ్రజ్యోతి): దిబ్బగుడ్డివలసలో ఆదివారం రాత్రి ఎస్పీ దామోదర్‌రెడ్డి పల్లెనిద్ర చేశారు. ఈ సం దర్భం గా గ్రామస్థులతో ఆయన సమావేశమయ్యారు. ప్రస్తుతం సమా జంలో జరుగుతున్న నేరాలు, వాటిని నుంచి ఎలా అప్రమత్తంగా ఉండాలనే దానిపై గ్రామస్థులకు అవగాహన కల్పించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. మహిళలు, చిన్నారులకు అండగా పోలీసు శాఖ ఎల్లప్పుడూ ఉంటుం దన్నారు. ఎవరైనా అసభ్యకరంగా వ్యవహరించినా, వెంటపడి వేధిం చినా, నేరాలకు పాల్పడినా చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్యక్రమంలో డీఎస్పీ భవ్యరెడ్డి, సీఐ సతీష్‌కుమార్, ఎస్ఐలు, టీడీపీ మండల అధ్యక్షుడు వాసిరెడ్డి సత్యనారాయణ, ఎంపీటీసీ సభ్యుడు వెన్నెల నాగరాజు. గ్రామ పెద్దలు, నాయకులు పాల్గొన్నారు.

ముగిసిన అఖండ భజన నామ సంకీర్తన

బొబ్బిలి, నవంబరు9 (ఆంధ్రజ్యోతి): సత్యసాయి మందిరంలో 24 గంటల పాటు నిర్వహించిన అఖండ నామ సంకీర్తన ఆదివారం సాయంత్రం ముగిశాయి. ప్రపంచవ్యాప్తంగా సత్యసాయి మందిరాల్లో శనివారం సాయంత్రం 6 గంటలకు అఖండ నామ సంకీర్తన ప్రారంభించి ఆదివారం సాయంత్రం 6 గంటల వరకూ కొనసాగిం చారు. విశ్వశాంతి కోసం నామ సంకీర్తనలు చేసినట్టు నిర్వకులు వెల్లడించారు. కార్యక్రమంలో స్థానిక సత్యసాయి సేవాసమితి కన్వీనర్ బి.లక్ష్మణరావు, జిల్లా సమితి వేదం కన్వీనర్ తమ్మిరెడ్డి వేణు గోపాలనాయుడు, మహిళా కన్వీనర్ ఎం.చిన్నమ్మ, బాలవికాస్ పిల్లలు, భక్తులు పాల్గొన్నారు.

పాలకొండ జిల్లాపై సీఎం సానుకూలత

● జిల్లా సాధన సమితి ప్రతినిధులు



మాట్లాడుతున్న జిల్లా సాధన సమితి ప్రతినిధులు

పాలకొండ, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): పాలకొండ డివిజన్‌ను జిల్లా ప్రకటించాలని, లేదా శ్రీకాకుళంలో కలపాలని కోరుతూ పాలకొండ జిల్లా సాధన సమితి శనివారం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును జిల్లా సాధన సమితి ప్రతినిధులు బుడితి అప్పలనాయుడు, వారాడ సుమంత్ నాయుడు కలిశారు. ఇందుకు సీఎం సానుకూలత వ్యక్తం చేశారని పాలకొండలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు తెలిపారు. వైసీపీ ప్రభుత్వం జిల్లాల పునర్విభజనలో పాలకొండ డివిజన్‌కు తీవ్ర అన్యాయం జరిగిందని సీఎంకు వివరించామ న్నారు. ఎన్నికల హమీలో భాగంగా భామిని బహిరంగ సభలో నియోజకవర్గాన్ని శ్రీకాకుళంలో కలుపుతామని ఇచ్చిన హామీని గుర్తు చేశామ న్నారు. భౌగోళికం, ఆర్థికంగా సమస్యలు ఉన్నా యని, వీటిని పరిగణనలోనికి తీసుకొని జిల్లా పునర్విభజనలో పాలకొండకు న్యాయం చేయాలని కోరామన్నారు. ఇందుకు ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారన్నారు. త్వరలో జరగనున్న క్యాబినెట్ సమావేశంలో చర్చిస్తారని హామీ ఇచ్చారన్నారు. అలాగే జిల్లాల పునర్విభజన ఉప సంఘం సభ్యులు హోంమంత్రి, వంగలపూడి అనిత, రెవెన్యూ మంత్రి అనగాన సత్యప్రసాద్‌లకు సమాచారం అందించామన్నారు. అలాగే శనివారం రాత్రి నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడును కలిసి పాలకొండ జిల్లా విషయం వివరించామన్నారు. ప్రభుత్వ నిర్ణయం మేరకు పాలకొండ జిల్లా సాధన సమితి ముందుకు వెళుతుందన్నారు. సమావేశంలో గౌరవ అధ్యక్షుడు కనపాక చౌదరినాయుడు, గుమ్మడి సింహాద్రి, తుమ్మగుంట శంకరరావు, రుంకు రామకృష్ణ, దుంపల రమేష్, నందాన సుధాకర్, పైల అక్కలనాయుడు, గణపతిరావు, వండాన కూర్మారావు, మండల గణేష్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

పేదలను ఆదుకోవడమే లక్ష్యం



మాట్లాడుతున్న గోవిందరాజులు

భామిని, నవంబరు9 (ఆంధ్రజ్యోతి): పేద కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకోవడమే కళింగ వైశ్య సంఘం లక్ష్యమని టీడీపీ సాధికారిత కళింగ కోమటి రాష్ట్ర కన్వీనర్ గోవిందరాజులు అన్నారు. ఆదివారం వాసవి కన్యకా పరమేశ్వరి కళింగ వైశ్యుల సంఘం ఆధ్వర్యంలో అనంతగిరి తోటలో వనభోజన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. పార్టీలకు అతీతంగా కులానికి ప్రాధాన్యత ఇచ్చేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. గతంలో సంఘం పోరాటం ద్వారా బీసీలుగా సాధించుకున్నామన్నారు. ఓబీసీ చేసేందుకు ప్రయత్నాలు చేస్తున్నామన్నారు. బీజేపీ శ్రీకాకుళం జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు సాయి కల్పన మాట్లాడుతూ అన్ని రంగాల్లో మహిళలు రాణిస్తున్నారన్నారు. కార్యక్రమంలో మండల వైశ్య సంఘం అధ్యక్షుడు కోరాడ రమణ, రాజేశ్, జి.షన్ముఖ తదితరులు పాల్గొన్నారు. వనభోజనాలకు సుమారు 350 కుటుంబాలు హాజరయ్యాయి.

తప్పిపోయిన వ్యక్తిని కుటుంబ సభ్యులకు అప్పగింత



గంగునాయుడును పట్టుకున్న పోలీసులు

గరుగుబిల్లి, నవంబరు9 (ఆంధ్రజ్యోతి): సంతోషపురం గ్రామానికి చెందిన నల్ల గంగునాయుడు తిరుపతిలో 15 రోజుల కిందట తప్పిపోయాడు. ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు తిరుపతిలో పోలీసులకు ఫిర్యాదు చేశారు. దాంతో తిరుపతి విష్ణు నివాసం ప్రాంతంలో తప్పిపోయిన గంగునాయుడు కోసం సుంకికి చెందిన ఎస్‌పీఎఫ్ కానిస్టేబుల్ వేమిరెడ్డి రఘు, యాంటీ డ్రగ్స్ టీమ్‌లో పనిచేస్తున్న వేమిరెడ్డి తిరుమలేశులు గాలించారు. తుదకు గంగునాయుడును వారు పట్టుకున్నారు. కుటుంబ సభ్యులకు ఆదివారం అతడిని అప్పగించారు.

ఎంప్లాయీస్ యూనియన్ ఎన్నిక ఏకగ్రీవం

సీతంపేట రూరల్, నవంబరు9 (ఆంధ్రజ్యోతి):సీతంపేటలోని సామాజిక భవనంలో భారతీయ పోస్టల్ ఎంప్లాయీస్ అసోసియేషన్ (బీపీఈఏ) ఎన్నిక ను ఆదివారం నిర్వహించారు. డివిజన్ సెక్రటరీ రణస్థలం శ్రీనివాసరావు ఆధ్వ ర్యంలో మండల అసోసియేషన్ ఎన్నిక ఏక్రగీవంగా జరిగింది. ఈ సంద ర్భంగా నిర్వహించిన సమావేశంలో డివిజన్ సెక్రటరీ శ్రీనివాసరావు మాట్లా డుతూ ఎన్నికల్లో పదవులు దక్కించుకున్న సభ్యులు తపాలాశాఖ అభి వృద్ధికి, యూనియన్ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు. కార్యక్ర మంలో ఎ.రవిబాబు, శివరాంలతో పాటు సీతంపేట తపాశాఖ సిబ్బంది ఎ.అప్పల నాయుడు, రాము పార్వతీపురం పోస్టల్ డివిజన్ తపాలా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా ఆరుద్ర నక్షత్ర పూజలు



శివలింగానికి రుద్రాక్షల అలంకరణ

పాలకొండ, నవంబరు9 (ఆంధ్రజ్యోతి): కార్తీకమాసంలో ఆదివారం ఆరుద్ర నక్షత్రం రాక సందర్భంగా పట్టణంలోని ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రం నక్కలపేటలోని లలితా మహా త్రిపురసుందరి సమేత అమృత మృత్యుంజయస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారికి రుద్రాక్షలతో అలంకరించారు. ప్రధాన అర్చకుడు శరత్‌బాబు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

పోస్టర్ ఆవిష్కరణ

పాలకొండ, నవంబరు9 (ఆంధ్రజ్యోతి): వైద్య కళాశాల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఈ నెల 12న వైసీపీ ప్రజా ఉద్యమ కార్యక్రమానికి సంబంధిం చిన పోస్టర్‌ను పట్టణంలో ఆదివారం ఎమ్మెల్సీ పాలవలస విక్రాంత్, మాజీ ఎమ్మెల్యే విశ్వాసరాయి కళావతి ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు కనపాక సూర్యప్రకాష్, వెలమల మన్మథరావు, దుప్పాడ పాపి నాయుడు, పల్లా భాను, తూముల లక్ష్మణరావు, నల్లి శివ తదితరులున్నారు.

మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి

భోగాపురం, నవంబరు9 (ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరూ మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని మారుతి వికలాంగుల సంఘం మండలాధ్యక్షుడు రామి శెట్టి చిన్నారావు కోరారు. ఆదివారం ముంజేరు, రామచంద్రపేట, కొంగవాని పాలెం, ముక్కాం, గూడెపువలస, రెడ్డికంచేరు, చేపలకంచేరు, బైరెడ్డి పాలెం, అమటాంరాయవలస, భోగాపురం గ్రామాల్లో మూడు చక్రాల రిక్షాపై తిరు గుతూ ప్రచారం నిర్వహించారు. మత్తుకు బానిసై జీవితాలను నాశనం చేసుకోవద్దని మారుతీ వికలాంగుల సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో బట్టా వెంకటరమణ, బమ్మి డి పాపారావు, ఎ.నారాయణ, కామేశ్వరరావు, సంతోషి, సన్యాసి తదితరులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయికి క్రీడాకారుల ఎంపిక

● సీతానగరంలో ముగిసిన రాష్ట్ర స్థాయి చదరంగం పోటీలు

సీతానగరం, నవంబరు9 (ఆంధ్రజ్యోతి): జోగింపేట ఎస్‌వోఈ విద్యాల యంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో మూడు రోజులుగా నిర్వ హించిన చెస్ పోటీలు ఆదివారం ముగిశాయి. ఈ నెల 7, 8, 9 తేదీలలో 79వ రాష్ట్రస్థాయి చెస్ పోటీల్లో రాష్ట్రంలోని నలుమూలల నుంచి 398 మంది క్రీడాకారులు, 70 మంది అఫీయల్స్ పాల్గొన్నారు. అండర్- 14, 17, 19 విభాగాల్లో వ్యక్తిగత, టీం విభాగాల్లో విజయం సాధించారు. జా తీయ స్థాయిలో నిర్వహించే పోటీలకు ఆంధ్రప్రదేశ్ నుంచి ప్రాతినిధ్యం వ హించనున్నారు. అండర్-19 బాలికలు ఎస్‌జీఎఫ్ ఏపీ టీమ్-2025కు ఆత్మకూరి టింపుల్ ప్రియ (నెల్లూరు), వై.లలిత (అనంతపురం), వేముల ప్రద్యుమ్న లక్ష్మి (నెల్లూరు), రెడ్డి నవ్యసాహితి (కృష్ణా) ఎంనికయ్యారు. అండర్-19 బాలురు ఎస్‌జీఎఫ్ ఏపీ టీమ్‌కు మజ్జి రామ్‌చరణ్‌తేజ్ (ఈస్ట్ గోదావరి), అల్లు భాస్కర పద్మశార్మఖ్‌రెడ్డి (చిత్తూరు), స్వప్న నిహాల్ (చిత్తూరు)... అండర్-17 బాలికల విభాగంలో సెలరాపు దేవిదీప్తియాస్వి (ఈస్ట్ గోదావరి), అస్మితా అనిమి (అనంతపురం), బత్తా లక్ష్మిప్రియా (విశాఖపట్నం), జలాది నందిక (కృష్ణా), మధుపాడ మనస్వి (విశాఖ పట్నం)... అండర్-17 బాలురు విభాగంలో ఎం.భార్గవ్ సునీత్‌సాకేత్ (ఈస్ట్ గోదావరి), గండవరపు కార్తీక్ (విశాఖపట్నం), కర్రి ఓంకార్ (వెస్ట్ గోదావరి) ప్రతిభ కనపర్చారు. చెస్ పోటీల్లో విజయం సాధించి జాతీయ స్థాయికి ఎంపికైన క్రీడాకారులందరికీ ఎస్‌జీఎఫ్ అధికారులు, జిల్లా విద్యా శాఖ అధికారులు అభినందించారు. నేషనల్ స్థాయిలో రాణించి రాష్ట్రానికి కీర్తి ప్రతిష్ఠలు తేవాలని ఆకాంక్షించారు. ఈ పోటీలు విజయవంతానికి కృషి చేసిన నిర్వాహక బృందానికి కృతజ్ఞతలు తెలిపారు.

వేర్వేరు చోట్ల పేకాట శిబిరాలపై దాడులు

●24 మంది అరెస్టు

కురుపాం/రూరల్, నవంబరు9 (ఆంధ్రజ్యోతి): శింగుపురం పరిసరాల్లో నిర్వహిస్తున్న పేకాట శిబిరంపై ఆదివారం సీఐ బి.హరి ఆధ్వర్యంలో కురు పాం పోలీసులు దాడులు నిర్వహించారు. 12 మంది పేకాటరాయుళ్లను అరెస్టు చేశారు. వారి నుంచి రూ. 68,920 నగదును స్వాధీనం చేసు కు న్నామని ఎస్ఐ నారాయణరావు తెలిపారు.

●పాలకొండ, నవంబరు9 (ఆంధ్రజ్యోతి): సిరికొండ మామిడితోటలో పేకాట శిబిరంపై ఆదివారం పోలీసులు దాడులు నిర్వహించారు. 12 మం దిని పేకాటరాయళ్లను అదుపులోకి తీసుకుని వారి నుంచి రూ.55,600 స్వాధీనం చేసుకున్నారు.

సాలూరు రూరల్‌కు ముగ్గురు ట్రైనీ ఎస్ఐలు

సాలూరు రూరల్, నవంబరు9 (ఆంధ్రజ్యోతి): సాలూరు రూరల్ పోలీస్‌స్టేషన్‌కు ముగ్గురు ట్రైనీ ఎస్ఐలను కేటాయించారు. మావోయిస్టు ప్రభావిత మండలం కావడంతో శిక్షణకు వాసుదేవ్, సాయితేజ, హుసేన్ లను నియమించారు. ఆదివారం సాలూరు దండిగాం రోడ్డులో వారు వాహన తనిఖీలను నిర్వహించారు. వారికి పోలీస్ విధులపై అవగాహన కల్పిస్తున్నామని సాలూరు రూరల్ ఎస్ఐ నరసింహమూర్తి తెలిపారు.

సంతనా సాఫల్య శిబిరం ప్రారంభం

గుమ్మలక్ష్మీపురం, నవంబరు9 (ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని వర్తక సంఘం భవనంలో ఆదివారం కుటుంబ ఐవీఎఫ్ సెంటర్ నిర్వ హించిన సంతాన సాఫల్య శిబిరాన్ని ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి ప్రారంభించారు. ఈ సందర్భగా ఆమె మాట్లాడుతూ సంతాన సాఫల్య ఉచిత శిబిరాన్ని సంతానం లేని దంపతులు, సంతాన సమస్యలు ఉన్న వారు వినియోగించుకోవాలన్నారు. కార్యక్రమంలో సీనియర్ వైద్యులు డా క్టర్ ప్రభాకరరావు, నియోజకవర్గ మహిళా కార్యదర్శి వెంపటాపు భారతి, వైద్యులు వివేక్, ధీరజ్, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జంఝావతి కాలువకు గండి



తులసిరామినాయుడువలస ప్రాంతంలో కాలువకు గండి పడిన దృశ్యం

గరుగుబిల్లి, నవంబరు9 (ఆంధ్రజ్యోతి): తులసిరామి నాయుడువలస ప్రధాన రహదారికి ఆనుకుని ఉన్న జంఝావతి కాలువకు ఆదివారం గండి పడింది. కొద్ది రోజుల క్రితం నెలకొన్న తుఫాన్ కారణంగా కాలువ మీదుగా వరద నీరు ప్రవహించింది. దాంతో గతంలో ఏర్పాటు చేసిన మట్టికట్టలు బలహీనపడటంతో కాలువకు గండి ఏర్పడింది. ఉల్లిభద్ర, తులసిరామినాయుడువలస ప్రాంతాల్లో కొన్నాళ్లుగా ఇదే పరిస్థితి నెలకొంది. అలాగే పార్వతీపురం మండలం అడ్డాపువీల ప్రాంతంలో కాలువ గట్టు బలహీనంగా ఉంది. గండిని పూడ్చేందుకు అధికారులు చర్యలు చేపట్టాలని రైతులు కోరారు.

మద్యాన్ని అక్రమంగా విక్రయిస్తే చర్యలు

గరుగుబిల్లి, నవంబరు9 (ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో అక్రమంగా మద్యం అమ్మకాలు చేపడితే చర్యలు తప్పవని సీతానగరం ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ డి.పద్మావతి హెచ్చరించారు. ఆదివారం మండలంలోని పలు గ్రామాల్లో ఆమె తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో గొట్టివలసకు చెందిన వ్యక్తిని అదుపులోకి తీసుకుని ఏడు మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. మద్యం దుకాణదారులు నిబంధనలను పాటించాలన్నారు. బెల్టు దుకా ణాలకు మద్యం సరఫరా చేసినట్లు నిర్ధారణ అయితే శాఖాపరమైన చర్య లు తప్పవన్నారు. మద్యం నాణ్యతపై సమస్యలు ఉన్నట్టయితే తెలియ పర్చాలన్నారు. బెల్టు దుకాణాల పరిధిలో మద్యం అమ్మకాలు, అలాగే సా రా తయారీ, అమ్మకం సమాచారాన్ని టోల్‌ఫ్రీ నెంబరు 14405కు గానీ 9440902373 గానీ అందించాలన్నారు.

విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు



విజేతలకు జ్ఞాపికలు అందజేస్తున్న దృశ్యం

పాలకొండ, నవంబరు9 (ఆంధ్రజ్యోతి): స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆదివారం విద్యార్థులకు సరదా చదువులు సంస్థ ఆధ్వర్యం లో సత్యసాయి టాలెంట్ హంట్ పరీక్ష నిర్వహించారు. సత్యసాయి సమితి కన్వీనర్ ఎస్.వి.రమణ, సంపత్‌కుమార్ ఆధ్వర్యంలో పరీక్ష జరిగింది. డిప్యూటీ డీఈవో పత్రి కృష్ణమూర్తి, విశ్రాంత డీఈవో తిరుమల చైతన్య, ఎంఈవో-2 ఆర్.ఆనందరావు పర్యవేక్షించారు. టాలెంట్ టెస్ట్‌లో ప్రథమ స్థానం సాధించిన గొడ్డు చైతన్యకు రూ.5వేలు, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన ఎం.వంశీకృష్ణ, ఐ.లహరికి వరుసగా రూ.3 వేలు, రూ.2 వేలతో పాటు జ్ఞాపికలు, సర్టిఫికెట్లను అందజేశారు. మామిడి వేణుగోపాలనాయుడు అందజేశారు. తర్వాత ర్యాంకులు సాధించిన ఎ.చందన, కె.గణేశ్, అక్షయ, ప్రశాంతి, కిరణ్మయి, గిరీష్, ఎం.చాందినిలకు రూ.500 చొప్పున నగదు ప్రోత్సాహకాలను అందజేశారు. ట్రైబుల్ వెల్ఫేర్ పాఠశాలకు చెందిన బి.అరుణ్‌కుమార్, దాసరి విష్ణు ప్రియ, గౌరీ, మణికంఠ, మేఘన, విజయలకు కన్సొలేషన్ బహుమతి కింద రూ. 300 చొప్పున అందజేశారు. కార్యక్రమంలో ఉపా ధ్యాయులు సతీష్, వాసుదేవరావు, హేమనీ కుమార్, నాగరాజు, అచ్యుతరావు, బౌరోతు శంకరరావు, ఉమామహేశ్వరరావు ఉన్నారు.

'తోటపల్లి'చైర్మన్‌గా పకీరునాయుడు



ఉత్తర్వులను అందజేస్తున్న ప్రభుత్వ విప్ జగదీశ్వరి

గరుగుబిల్లి, నవంబరు9 (ఆంధ్రజ్యోతి): ఉత్తరాంధ్రలో చినతిరుపతిగా ప్రసిద్ధిగాంచిన తోటపల్లి శ్రీవెంకటేశ్వర, కోదండ రామస్వామి దేవస్థానం చైర్మన్‌గా తోటపల్లికి చెందిన మార్కొండ పకీరునాయుడును నియమితులయ్యారు. ఈమేరకు ధార్మిక పరిషత్, దేవాదాయశాఖ ఉన్నతాధికారులు ఉత్తర్వులు విడుదల చేశారు. చైర్మన్‌తో పాటు దేవస్థానం ట్రస్టు బోర్డు సభ్యుల నియామక ఉత్తర్వులను ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి అందించారు. ఈ దేవస్థానం దేవాదయశాఖ పరిధిలోకి 1980లోకి వచ్చింది. దాంతో 45 సంవత్సరాలుగా ఇతర ప్రాంతాలకు చెందిన 9 మంది వ్యక్తులను గత ప్రభుత్వాలు చైర్మన్లుగా నియమించాయి. అయితే తోటపల్లి గ్రామానికి చెందిన మార్కొండ పకీరునాయుడుకే చైర్మన్ పదవి అప్పగిం చాలని కార్పొరేషన్ డైరెక్టర్లు అంబటి రాంబాబు, అక్కేన మధుసూదనరావుతో పాటు పరిసర ప్రాంతాలకు చెందిన టీడీపీ ప్రతినిధులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, దేవస్థానం అభివృద్ధి ట్రస్ట్ ఎగ్జిక్యూటివ్ సెక్రటరీ డాక్టర్ డి.పారినాయుడుతో పాటు పలువురు ప్రభుత్వ విప్ దృష్టికి ప్రతిపాదనలు తీసుకువెళ్లారు. దీంతో ఆమె ముఖ్యమంత్రితో పాటు దేవాదయశాఖ మంత్రికి ప్రతిపాదనలు పంపించారు. పర్యవసానంగా చైర్మన్‌తో పాటు మరో 11 మంది సభ్యులను నియామకం జరిగింది. దేవస్థానం చైర్మన్‌గా ఈ నెల 23న తోటపల్లిలో చైర్మన్‌గా పకీరునాయుడు ప్రమాణ స్వీకారం చేసేందుకు అవసరమైన చర్యలు చేపడుతున్నట్లు దేవస్థానం ఈవో బి.శ్రీనివాస్ తెలిపారు.

కార్యకర్తలే టీడీపీకి బలం



మాట్లాడుతున్న శ్రావణ్‌కుమార్

వీరఘట్టం, నవంబరు9 (ఆంధ్రజ్యోతి): టీడీపీకి కార్యకర్తలే బలమని అరకు పార్లమెంట్ అధ్యక్షుడు, గిరిజన సహకార సంస్థ చైర్మన్ కిడారి శ్రావణ్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలో ఆదివారం నియోజకవర్గ ఇన్‌చార్జి పడాల భూదేవి అధ్యక్షతన జరిగిన నియోజకవర్గ సంస్థాగత ఎన్ని కల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ పార్టీ బలపడితేనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. కార్యకర్తల కృషి ద్వారానే పార్టీ పటిష్టత సాధ్యపడుతుందన్నారు. పార్టీ కోసం శ్రమించిన, నిబద్ధతతో పనిచేసిన కార్యకర్తలకే భవిష్యత్తులో ప్రాధాన్యం ఉంటుందన్నారు. ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తేనే పార్టీపై వి శ్వాసం పెరుగుతుందన్నారు. సమావేశంలో నియోకవర్గ పరిశీలకులు, శ్రీకాకు ళం డీసీసీబీ చైర్మన్ సూర్యనారాయణ, రాష్ట్ర కమిటీ కార్యదర్శి కర్నేన అప్పల నాయుడు, ఖండాపు వెంకటరమణ, శాసుబిల్లి బుజ్జి, అప్పలనాయుడు తదిత రులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుడికి సత్కారం



రమేశ్‌ను సత్కరిస్తున్న మంత్రజోల గ్రామస్థులు

కురుపాం రూరల్, నవంబరు9 (ఆంధ్రజ్యోతి): మంత్రజోలలో ఉపాధ్యాయుడు మండంగి రమేశ్‌ను గ్రామస్థులు ఘనంగా సత్కరించారు. రమేశ్ 1989-1994 మధ్య కాలంలో మంత్ర జోలలో ఉపాధ్యాయుడి పనిచేశారు. అప్పట్లో ఆయన కృషి ఫలితంగా మంత్రజోలలో చాలామంది ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారు. కేవలం పాఠాలు చెప్పడమే కాకుండా గ్రామానికి రోడ్డు, విద్యుత్ సౌకర్యం కల్పనకు ఆయన ఎంతో కృషి చేశారు. విద్యార్థులు డ్రాపౌట్లు లేకుండా చూడటంతో రమేశ్ ప్రజల మన్ననలు పొందారు. అందుకు కృతజ్ఞతగా ఆదివారం ఆయ న్ని మంత్రజోలలో సత్కరించారు. కార్యక్రమంలో మంత్రజోల గ్రామ పెద్ద జీలకర్ర జట్టు, ఉపాధ్యాయులు కాంతారావు, అజయ్‌కుమార్ పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థినుల ఎంపిక



ఎంపికైన విద్యార్థినులతో హెచ్‌ఎం, పీఈటీలు

సీతంపేట రూరల్, నవంబరు 9 (ఆంధ్రజ్యోతి): సీతంపేట ఐటీడీఏ పరిధిలో రెండు రోజులు గా నిర్వహించిన క్లస్టర్, జిల్లా స్థాయి క్రీడా పోటీల్లో సామరెల్లి గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలికల ఉన్నత పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యారినులు ఉత్తమ ప్రతిభ కనబరిచారు. వాలీబాల్ పోటీల్లో సామరెల్లి పాఠశాలకు చెందిన నిమ్మక నందిని, బిడ్డిక భాగ్య మెరుగైన ఆటతీరు కనబరచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. విశాఖపట్నంలో జరగనున్న ఐటీడీఏల రాష్ట్రస్థాయి వాలీబాల్ క్రీడా పోటీల్లో ఇద్దరు విద్యార్థులు పాల్గొననున్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులను హెచ్‌ఎం ఆరిక భాస్కరరావు, పీఈటీ జనార్దనరావు అభినందించారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

పాలకొండ, నవంబరు9 (ఆంధ్రజ్యోతి): మండలంలోని నాగావళి నది రేవు నుంచి అ క్రమంగా ఇసుక తరలిస్తున్న నాలుగు ట్రాక్టర్లను పోలీసులు ఆదివారం పట్టుకున్నారు. వాటిని రెవెన్యూ అధికారులకు అప్పగించారు. ఇసుక అక్రమ రవాణాపై అం దిన సమాచారం మేరకు పోలీసులు దాడులు చేశారు.